# 139 (New Syllabus)

III

Total No. of Questions – 10
Total No. of Printed Pages – 4

Regd. No.

## Part - III
## TELUGU, Paper - I
### (Modern Language)

*Time : 3 Hours ]* *[ Max. Marks : 100*

సూచన : ప్రశ్న పత్రము ప్రకారము వరుస క్రమంలోనే సమాధానాలు రాయండి.

I. ఈ క్రింది పద్యములలో ఒక దానికి సమగ్ర వ్యాఖ్య రాయండి. 1 × 8 = 8

(1) నిండు మనంబు నవ్య నవనీత సమానము, పల్కు దారుణా
ఖండల శస్త్రతుల్యము జగన్నుత విప్రులయందు; నిక్కమీ
రెండును రాజులందు విపరీతము; గావున విప్రుఁడోపు, నో
పండతి శాంతుఁడయ్యు నరపాలుఁడు శాపము గ్రమ్మఱింపఁగన్.

(2) వాసో విగ్రహమెన్న; రాకలియు నీర్వట్టున్ గణింపర్; తలల్
మాసెంగాయన; రంగముల్ బడలినన్ బాటింప; రట్లుండనీ
యాసాయంబుగ నానిశాత్యయముగా నామ్నాయముల్ క్రోల్చుచో
నాసీన ప్రచలాయితంబయిన లేదాహా ! వితర్కింపఁగన్

II. ఈ క్రింది వానిలో రెండింటికి సందర్భ సహిత వ్యాఖ్యలు వ్రాయండి. 2 × 4 = 8

(1) ఏను గుర్వర్థమర్థినై మానవేశ ! కడగి వచ్చితి.

(2) గద్గద స్వరమున జీవింపు మనము నాశీర్వదించె.

(3) కడుసౌఖ్యమె కోరుసతికి కలయిక తగునే ?

(4) తలలు బోడులైన తలపులు బోడులా ?

**III.** ఈ క్రింది వానిలో ఒక దానికి **25** పంక్తులలో సమాధానము రాయండి. **1 × 7 = 7**

(1) బసవేశ్వరుని పెండ్లి ఆధారంగా ఆంధ్రుల వివాహ వేడుకలను వివరించండి.

(2) అయుత నియుతుల వృత్తాంతాన్ని తెలియజేయండి.

(3) అన్నమయ్య సంకీర్తన లోని సారాంశాన్ని వివరించండి.

**IV.** ఈ క్రింది వానిలో రెండింటికి **5** లేక **6** పంక్తులలో సంక్షిప్త సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(1) ఉదంకుడు పౌష్యునకు శాపం ఎందుకిచ్చాడు ?

(2) పోతన రచనలను తెలియజేయండి.

(3) కంచర్ల గోపన్న విషయమై ప్రచారంలో ఉన్న అంశాలను తెలుపండి.

(4) శతక లక్షణాలను తెలియజేయండి.

**V.** ఈ క్రింది వానిలో ఒక దానికి **25** పంక్తులలో సమాధానం రాయండి. **1 × 7 = 7**

(1) మిత్ర భేదం పాఠ్యభాగం ద్వారా తెలియ వచ్చే నీతిని వివరించండి.

(2) చిత్రకళలు అంటే ఏమిటి ? వాటి స్వరూప స్వభావాలను గురించి వివరించండి.

(3) పొడుపు కథల పుట్టుక, వ్యాప్తి గురించి వివరంగా రాయండి.

**VI.** ఈ క్రింది వానిలో రెండింటికి **5** లేక **6** పంక్తులలో సంగ్రహ సమాధానాలు రాయండి. **2 × 4 = 8**

(1) కనుపర్తి వరలక్ష్మమ్మ గారి రచనల్ని తెలపండి.

(2) సంస్కృతి అంటే ఏమిటి ?

(3) జానపద విజ్ఞానం అంటే ఏమిటో వివరించండి.

(4) జి.వి. సుబ్రహ్మణ్యం గారి గురించి వివరించండి.

VII. (అ) ఈ క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. $5 \times 1 = 5$

(1) నన్నయ్య రచించిన వ్యాకరణ గ్రంథం ఏది ?

(2) తెలుగులో వెలువడిన తొలి స్వతంత్ర పురాణం ఏది ?

(3) ధ్రువుని తల్లి పేరేమిటి ?

(4) త్యాగయ్య గురువు ఎవరు ?

(5) వేమనను వెలుగులోకి తెచ్చిన వారెవరు ?

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. $5 \times 1 = 5$

(1) గృహలక్ష్మి స్వర్ణ కంకణాన్ని తొలిసారిగా ఎవరు పొందారు ?

(2) 'ఆంధ్ర సాహిత్య చరిత్ర సంగ్రహం' గ్రంథ కర్త ఎవరు ?

(3) జాతి జీవితం దేని వంటిది ?

(4) పింగళి లక్ష్మీకాంతం గారు ఎవరితో కలసి జంట కవిత్వం రాశారు ?

(5) 'స్టాండర్డ్ డిక్షనరీ ఆఫ్ ఫోక్‌లోర్' గ్రంథ రచయిత ఎవరు ?

VIII. (అ) ఈ క్రింది వానిలో మూడింటికి 20 పంక్తుల సమాధానాలు రాయండి. $3 \times 6 = 18$

(1) కావ్య హేతువులను వివరించండి.

(2) కావ్య ప్రయోజనాలను విశ్లేషించండి.

(3) శతకం, యక్షగాన ప్రక్రియలను వివరించండి.

(4) రసం అంటే ఏమిటో తెలిపి, రస సంఖ్యను వివరించండి.

(5) విభావానుభావాల గురించి తెలియజేయండి.

(6) సాత్త్విక భావాలను వివరించండి.

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. $6 \times 1 = 6$

(1) భీమ ఖండంలో యక్షగాన ప్రశంస చేసిన కవి ఎవరు ?

(2) భోగినీ దండకం రచించిన దెవరు ?

(3) 'ప్రతిభ నవనవోన్మేషశాలిని యైన ప్రజ్ఞ' అన్నదెవరు ?

(4) రస పదానికి ఋగ్వేదంలో గల అర్థాలేమిటి ?

(5) అద్భుత రసానికి స్థాయి భావం ఏది ?

(6) సంచారి భావాలకు మరొక పేరేమిటి ?

IX. (అ) క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

(1) మత్తేభము (2) ఆటవెలది (3) సీసము

(ఆ) క్రింది ప్రశ్నలకు ఏక వాక్య సమాధానాలు రాయండి. 1 × 5 = 5

(1) గణాలు ఎన్ని విధాలు ?

(2) నల, నగ, సల, భ, ర,త అనే గణాలను ఏమంటారు ?

(3) పద్యపాదంలోని రెండవ అక్షరాన్ని ఏమంటారు ?

(4) ద్విపద ఏ వర్గానికి చెందుతుంది ?

(5) జాతుల్లో ప్రధాన పద్యం ఏది ?

X. (అ) ఈ క్రింది వానిలో ఒక దానికి లక్ష్య లక్షణ సమన్వయం చేయండి. 1 × 5 = 5

(1) లాటాను ప్రాసాలంకారము

(2) ఉత్ప్రేక్షాలంకారము

(3) శ్లేషాలంకారము

(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఏకవాక్య సమాధానాలు రాయండి. 1 × 5 = 5

(1) అలంకారాలు ప్రధానంగా ఎన్ని రకాలు ?

(2) రెండు వాక్యాలకు బింబ ప్రతిబింబత్వముంటే అది ఏ అలంకారం ?

(3) రెండేసి వ్యంజనాల జంటలు వ్యవధానం లేకుండా ఆవృత్తమైతే అది ఏ అలంకారం ?

(4) యమకం అర్థాలంకారమా ? శబ్దాలంకారమా ?

(5) ప్రకృతా ప్రకృతాలకు ధర్మైక్యం చెపితే అది ఏ అలంకారం ?

---